## జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ

**గుంటూరు కలెక్టరేట్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ హాజరుకాగా..కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు గుంటూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఓ ఖాజావలి, జిల్లా అధికారుల హాజరయ్యారు. ఈ సదస్సులో భాగంగా భవిష్యత్ లక్ష్యాలపై కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. 6నెలల పాలనలోచేపట్టిన సంక్షేమం, అభివృద్ధి అంశాలపై సమీక్షించారు. నూతనంగా తీసుకొచ్చిన పాలసీలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్ధేశం చేయడంతో పాటు..నాలుగున్నరేళ్ళు ఎలాంటి లక్ష్యాలతో ముందుకెళ్ళాలని సమాలోచనలు చేశారు. అంతేకాకుండా ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామవార్డు సచివాలయాలు, వాట్సప్ గవర్నెన్స్, ప్రజల్లో సానుకూల దృక్పథం వంటి అంశాలపై చర్చించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యాన, పౌరసరఫరాలు, అటవీ, జలవనరులు, పంచాయతీరాజ్‌వంటి శాఖలపై సమీక్షించారు. గురువారం పరిశ్రమలు, ఐటి, పెట్టుబడులు, విద్యుత్, మానవ వనరులు, రవాణా, రోడ్లు భవనాలు, గృహనిర్మాణం, వైద్యం, ఆరోగ్యం వంటి రంగాలపై సమీక్ష నిర్వహిస్తారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు నెలల సమయంలో జిల్లా కలెక్టర్లతో రాష్ట్రముఖ్యమంత్రి నిర్వహించడం ఇది రెండోసారి.

## మూలికా వైద్యంపై పరిశోధనలు రావాలి

### -ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ప్రజారోగ్యం కాపాడటం కోసం మూలిక వైద్యంలో విస్తృత పరిశోధనలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి సూచించారు. వర్సిటీలోని ఫార్మసీ కళాశాల్లో రెండు రోజులుగా జరుగుతున్న మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్ అనే జాతీయ సదస్సు గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రెక్టార్ రత్నషీలామణి మాట్లాడుతూ ఔషదాలు కనుగొనడంలో ఫార్మాసిస్టులదే కీలకపాత్ర అన్నారు. ఉదయం జరిగిన ప్లీనరీ సెషన్‌లో ఆచార్యగురువాయురప్పన్ మాట్లాడుతూ క్యాన్సర్ నివారణలో నూతన ఆవిష్కరణలు, క్యాన్సర్ రోగులు ఎదుర్కొనే ఇతర ఇబ్బందులను నివారించడానికి తానుచేసిన పరిశోధనలో సత్ఫలితాలు వస్తున్నాయని విద్యార్థులకు వివరించారు. హైదరాబాదులోని నల్ల నరసింహారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డిన్ ఆచార్య సిహెచ్ కృష్ణమోహన్ మాట్లాడుతూ తన పరిశోధనలో ప్రీ క్లినికల్ ల్యాబ్ అనుభవాలను వివరించారు. ఒక వైద్యుడు తప్పుచేస్తే ఒకరు, ఇద్దరు రోగులు మరణిస్తారు. అదే ఒక ఫార్మాసిస్టు వలన తప్పుజరిగితే కొన్ని వందల మంది ఇబ్బందులు పడతారని ఆయన స్పూర్తిదాయక సందేశాన్ని ఇచ్చారు. పోస్టర్ ప్రజెంటేషన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బిఓఎస్ చైర్మన్, చిప్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.విద్యాధరరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.ప్రమీలారాణి, తదితరులు మాట్లాడారు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ డి.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ పోస్టర్ ప్రజెంటేషన్లకు 137మంది పాల్గొనగా రెండు రోజుల జాతీయ సదస్సులో వివిధ యూనివర్సిటీలు, కళాశాలల నుంచి 800మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. సదస్సు విజయవంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.




## క్రీస్తు చూపిన మార్గం ఆచరణీయం

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మానవాళి రక్షణ కోసం యేసు క్రీస్తు భూలోకంలో జన్మించారని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో గురువారం జరిగిన కృతజ్ఞత గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి పాస్టర్ పాల్ అధ్యక్షత వహించారు. క్రిస్టినా మాట్లాడుతూ క్రీస్తు పుట్టన తర్వాత క్రీస్తు శకం క్రీస్తు పూర్వం ప్రారంభమయ్యాయని తెలిపారు. క్రీస్తు చూపిన మార్గం ఆచరణీయమన్నారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్, కూచిపూడి రవికిరణ్, పాస్టర్ కాలేబు, లూథర్ శాస్త్రీ, షీలా వర్ధిని తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆవిర్భవించినదే తెదేపా

### -జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆవిర్భవించిందని జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని కాకానినగర్, గాంధీ బొమ్మ కూడలి ప్రాంతంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో గురువారం జరిగిన టిడిపి సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో రాజగోపాల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిలో సభ్యునిగా చేరటం ఒక వరంగా భావించాలన్నారు. కేవలం రూ.100ల సభ్యత్వం పొందటం ద్వారా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.10 వేలు మట్టిఖర్చులకు, రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించిన ఏకైకపార్టీ తెలుగుదేశమని అన్నారు. కాగా కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కూడా పాల్గొన్నారు.

## ఏఎన్‌యు వద్ద ఘనంగా ఎమ్మెల్యే నరేంద్ర జన్మదిన వేడుకలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 12, ప్రభాతవార్త : టిఎన్ఎస్ఎఫ్, టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద స్థానిక ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్రకుమార్ ముందస్తు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 57కేజీల భారీ కేక్‌నుఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిష్యత్తులో దూళిపాళ్ళ నరేంద్రకుమార్ మరింత ఉన్నతపదవులు అధిరోహించాలని ఆశిస్తున్నామన్నారు. గత 30ఏళ్ళుగా రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా ఉన్నారని ఎంతో విలువలతో నిబద్దత, అంకితభావంతో పనిచేశారని టిఎన్‌టియుసి, టిఎన్ఎస్ఎఫ్ సమన్వయకర్త డాక్టర్ మందూరి వెంకటరమణ తెలియజేశారు. టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బత్తుల హేమంత్ కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులకు దూళిపాళ్ళ నరేంద్ర రాజకీయ ప్రస్థానం ఆదర్శం అని అడుగు జాడల్లో నడుస్తూ విద్యార్థులు, యువత పార్టీకోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో వికాస అధ్యక్షులు నీలం ప్రసాద్, నూతక్కి వెంకటేశ్వర్లు, శ్రీనివాసు, రాధాకృష్ణ, బసవేశ్వరరావు, టిఎన్‌టిసి నాయకులు కోటేశ్వరరావు, డైలీ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు ప్రభాకర్, నీలకంఠేశ్వరరావు, కమిటా ఉపాధ్యక్షులు రత్తయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు రాయపాటి అమృతరావు మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గానికిగత ఆరు పర్యాయాలుగా తిరుగులేని నాయకుడిగా నరేంద్ర కుమార్ ఎదిగాడని ఆ ఎదుగుదలకు ఆయన యొక్క నిబద్దత, ప్రజలతో సత్సంబంధాలు ఎంతో అనుబంధంగా ఉంటారన్నారు. నరేంద్రకుమార్ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావు, ప్రస్తుత చంద్రబాబు నాయకత్వంలో లోకేష్ ఆధ్వర్యంలో కూడా పనిచేయడం ఎంతో గొప్ప విషయం అని వారి నాయకత్వం నేటి విద్యార్థులకు యువత ఆదర్శంగా తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హరీష్, యశ్వంత్ గోపిచంద్, శిరీష్, గోపి భాను అఖిల్ భాస్కర్ స్వామి విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షల తీరును పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి

**గుంటూరు విద్య, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక గుంటూరు నగరంలోని పాతబస్టాండ్ నందుగల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల్లో జరుగుతున్న ఎస్ఏ టర్మ్ -1 పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు దృష్టిలో ఉంచుకొని ఒక ప్రణాళిక ప్రకారం విద్యార్థిని విద్యార్థులను చదివించాలని తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోవాలని, సబ్జెక్టుగా ప్రణాళిక తయారు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయిని మరియు ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షలు నిర్వహించే క్రమంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని పరీక్షల అయిన వెంటనే ప్రశ్నాపత్రాలు దిద్ది విద్యార్థులకు అందించాలని, విద్యార్థులు రాసిన తప్పును సరిచేసి ప్రశ్నా పత్రాలు చదివించాలని సివి రేణుక తెలియజేశారు.

# గుంటూరు వార్త

## రెండోవ రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్

**గుంటూరు కలెక్టరేట్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళిక..తదితర అంశాలపై రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో నిర్వహిస్తున్న కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో రెండో రోజు గురువారం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ పాల్గొన్నారు. ఆ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా అధికారులు వీక్షించారు. రెండోరోజు కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో పరిశ్రమలు, ఐటి, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, పర్యాటక రంగం అభివృద్ధి పెట్టుబడులు, రెవెన్యూ, విద్యుత్, మానవ వనరులు, రవాణా, రోడ్లు భవనాలు, గృహనిర్మాణం, వైద్యం, ఆరోగ్యం వంటి రంగాలపై సమీక్షించారు.



## ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి కృషి : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** పశ్చిమ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలను క్షేత్రస్థాయికి వెళ్ళి ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పర్యవేక్షించడం జరిగింది. తొలుత బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం, కొరిటెపాడు, గుజ్జనగుండ్ల వరకు ద్విచక్రవాహనం మీద ప్రయాణించి ట్రాఫిక్ సమస్యలను పరిశీలించారు. కొన్ని చోట్ల ట్రాఫిక్ జాం అవ్వడానికి కూడళ్ళలో చిరువ్యాపారులు తోపుడుబండ్లు రోడ్ల మీద నిలపటమేనని గుర్తించారు. ఓషాపింగ్ కాంప్లెక్స్‌లోని వెళ్ళి రోడ్డు మీద ఏర్పాటుచేసిన కెమెరాల పనితీరును పరిశీలించి, మంచి నాణ్యత కలిగిన కెమెరాలను ఏర్పాటుచేయాల్సిందిగా కోరారు. గుజ్జనగుండ్ల ప్రాంతంలో ఓ షాపింగ్‌కాంప్లెక్స్ నిర్వాహకులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంఆ వ్యవహరించడం ట్రాపిక్ జాం అవ్వకుండా చూడటానికి వారి సిబ్బందిని నియమించకుండా ఉండడం పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. జెకెసి కళాశాల రోడ్డు కూడలిలో కొంతమంది అనధికార ఆటోస్టాండ్ ఏర్పాటు చేసి ఆటోవాలాల నుంచి డబ్బులు వసూలు చేస్తు ట్రాఫిక్ జాం కావడానికి వీల్లేదని మాధవి హెచ్చరించారు. పట్టాభిపురం మెయిన్‌రోడ్డులో బారికేడ్లు ఏర్పాటు చేయడం వలన ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి కొంతమంది తీసుకొచ్చారు.

పర్యటనలో ద్విచక్రవాహనదారులు, కారులు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోకుండా ఉండటాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, ప్రమాదాల బారీ నుంచి మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండని, తెలుగు రాష్ట్రాల్లో ప్రతిఏటా 13వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని తెలుపుతూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలుపుతూ వారికి గులాబి పువ్వులు అందించారు. పట్టాభిపురంలో కొంతమంది అకతాయాలు తమని వేధిస్తున్నారని కొంతమంది విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే నేరుగా అక్కడికి వెళ్ళి ఆయా ప్రాంతాన్ని పరిశీలించి, ఆకతాయిలకు అడ్డుకట్ట వేయాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాపిక్ సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించి ప్రధాన కూడళ్ళలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలు నిర్వహణలేక అలంకార ప్రాయంగా మారాయన్నారు. మేము అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రధాన కూడళ్ళలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటుచేశామన్నారు. బైక్ రేసర్లకు అడ్డుకట్ట వేయాలన్న లక్ష్యంతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే శంకర విలాస్ బ్రిడ్జి పనులు మొదలవ్వబోతున్నాయి, కమర్షియల్ కాంప్లెక్స్‌ల వారు తప్పనిసరిగా మంచి నాణ్యత కలగిన కెమెరాలు ఏర్పాటుచేయాలని కోరారు. ప్రధానకూడళ్ళలో స్పీడ్ గన్‌లు ఏర్పాటుచేయాలని ఆలోచన ఉన్నామన్నారు. ఇది భారీ వ్యయంతో కూడుకున్నదని సిఎస్ఆర్ ఫండ్‌ద్వారా లేదా దాతలు ఎవరైనా ముందుకు రావాలని కోరుతున్నామని, ఈ చర్యలతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీచేసిన ప్రభుత్వ విప్ సౌమ్య

**నందిగామ డిసెంబర్ 12 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని 25 మంది బాధితులకు ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం కాకానీ నగర్ కార్యాలయంలో పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆపరేషన్ మరియు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన రే.2056562/- ల చెక్కులను 25 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహృదయంతో బాధితుల కోసం సీఎం సహాయ నిధులు చెక్కులను విడుదల చేయటం ఆనందదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అందించిన ఈ సహాయనిధి ద్వారా సుమారు 25 మందికి జీవితాలు నిలబడుతున్నాయన్నారు. కార్యక్రమంలో కోగంటి బాబు కోట వీరబాబు వీరంకి వీరస్వామి కొండ్రగుంట శ్రీనివాసరావు పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.



## చీమలపాడు హైస్కూలు నందు పది పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలి

ఎ కొండూరు, డిశంబరు 12, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ ఏడాది మార్చిలో జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్దిని విద్యార్థులు అన్ని సౌకర్యాలు ఉన్న చీమలపాడు హైస్కూల్లో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏడాది ఈ హైస్కూలు విద్యార్థులు మైలవరం మండలం పుల్లూరు, చంద్రగూడెం, మైలవరం పరీక్షా కేంద్రాలకు వెళ్లి పరీక్షలు రాయాల్సి ఉండడంతో సమయానికి బస్సులు లేక వేరే మండలం మైలవరం మండలంలోని సెంటర్లకు సమయానికి చేరుకోలేక నానా అవస్థలు పడుతూ తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ హైస్కూలు విద్యార్థులు వేరే దూరప్రాంతంలోని మైలవరం మండలం పరీక్షా కేంద్రాలకు వెళ్లి పరీక్షలు రాయాల్సిన దుస్థితిని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారుల నిర్వాకాన్ని ఆక్షేపించారు. ఇకనైనా ఈ మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు స్వంత మండలమైన ఎ కొండూరు మండలంలో చీమలపాడు హైస్కూలు పరీక్షా కేంద్రంగా మంజూరు చేయాలని లేని పక్షంలో ఎంపిడివో, ఎంఈవో కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తామని చీమలపాడు, రామచంద్రాపురం, కృష్ణారావుపాలెం, రుద్రవరం, కుదప, మాధవరం గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

## ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్ల శుభ్రం పట్ల శ్రద్ధ చూపాలి : కమిషనర్

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్ల శుభ్రం పట్ల శ్రద్ధ చూపాలని శానిటేషన్ కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సుద్దపల్లి డొంక, ప్రగతినగర్, పొన్నూరు రోడ్డు, ఎల్ఆర్ కాలనీ, పట్నంబజార్ తదితర ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించి పనులను పరిశీలించడంతో పాటు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఇంటింటి చెత్త సేకరణ నూరుశాతం జరగాలన్నారు. అలాగే శానిటరీ డివిజన్ల వారీగా పిన్ పాయింట్ మేరకు పారిశుద్ధ్య పనులు జరగాలన్నారు. డ్రైన్ల మీద ఆక్రమణలు లేకుండా ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఎల్ఆర్ కాలనీలో డ్రైన్‌లో మురుగు పారుదల లేకుండా ఉండడం, వ్యర్థాలు నిలవడాన్ని గమనించి సంబంధిత శానిటరీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుండి పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని పలు



ఫిర్యాదులు అందుతున్నాయని, సచివాలయ పరిధిలో కార్యదర్శులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. నూతన సిసి రోడ్ల నిర్మాణ సమయంలోనే ఎండ్ టు ఎండ్ కు నిర్మాణం చేయాలన్నారు. అనంతరం ఏటి అగ్రహారం, రామనామక్షేత్రం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల జాప్యంపై ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు పూర్తి కాకపోవడం వలన దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిసిపి సూరజ్‌కుమార్, డిఈఈలు నాగభూషణం, మధుసూదన్, శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు సాదిక్ భాష, రెహ్మాన్, కార్పోరేటర్లు మీరావలి, ఆబీద్ బాష, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేటి నుండి యధావిధిగా మంచినీటి సరఫరా : కమిషనర్

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** గుంటూరు నగరానికి ఉండవల్లి పంపింగ్ కేంద్రం నుండి త్రాగునీటిని సరఫరా చేసే 1600 ఎం.ఎం.డయా మేజర్ పైపు లైన్ పై తక్కెళ్ళపాడు గ్రామంలో ఏర్పడిన లీకును జిఎంసి ఇంజనీరింగ్ అధికారులు షెడ్యూల్ కి ముందే బుధవారం రాత్రి కి పూర్తి చేశారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం సాయంత్రం పాక్షికంగా, శుక్రవారం ఉదయం నుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని వార్డు సచివాలయాల వారీగా కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశామని కమిషనర్ తెలియజేశారు.


లీకైన ప్రాంతంలో మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

## వైకాపా పాలనలో రైతులు ఎంతగానో నష్టపోయారు: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త:** వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేయకపోతే మళ్లీ రాజకీయాల్లో ఓట్లు అడగను. రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. రైతుల్ని మోసం చేసే పార్టీ మాది కాదన్నారు. గత వైకాపా పాలకులు ప్రతి ఎకరాకు నీరందించకపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్నారు. గత ఎమ్మెల్యే పల్నాడులో ప్రతిసారి వరికపూడిసెల ప్రాజెక్టు పేరు చెప్పి ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్నారు. ఏ మొహం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేశారు. ఇప్పుడు రైతుల గురించి మాట్లాడుతున్నారు. జెర్రివాగు, ధర్మవరం ఎత్తిపోతల పథకాలను మూలనపడేశారు. కమిషన్లకు కక్కుర్తిపడి పథకాలను అటకెక్కించారు. రైతులకు అన్యాయం చేశారు. వైకాపా ప్రభుత్వంలో కనీసం తాగునీటి ఫిల్టర్‌బెడ్లు మార్చిన దాఖలాల్లేవు. మాచర్ల మున్సిపాలిటీని రూ.7 కోట్ల అప్పులు తేల్చారు. నాడు ప్రజలకు రెండు, మూడు రోజులు దాకా నీటిని సరఫరా చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. బుగ్గవాగు నుంచి మాచర్ల పట్టణానికి నీటిని తీసుకొస్తానని ప్రజలను మోసం చేశారు. కాంట్రాక్టు మున్సిపల్ కార్మికులను దాదాపు 15 మందితో సొంత ఇళ్లలో పనులు చేయించుకున్నారు. మున్సిపల్ నిధులను కాన్వాయ్‌లోని వాహనాల డీజిల్‌కు వెచ్చించారు. పీడబ్ల్యూడీ కాలనీలో ఇళ్ల స్థలాలను పట్టణ ప్రజలకు ఇవ్వకుండా వైకాపా అనుయాయులకు పంచిపెట్టారు. అయిదేళ్ల పాలనలో ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదు. రైతాంగాన్ని మోసం చేశారు. ఆఖరికి పొలం గట్ల మీద కూడా పార్టీ రంగులు, జెండాలు పాతారు. రైతులను మోసం చేశారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో, ఏమి చేయబోతుందో చెబుతామన్నారు. వైకాపా పాలకులు రైతుల్ని ఎంతగానో ఇబ్బంది పెట్టారు. అక్రమాలన్నీ బయటికి తీస్తాం. వైకాపా నాయకుల అక్రమాలకు చరమగీతం పాడతాం. అక్రమార్కులను వదిలిపెట్టే ప్రశ్నలేదు. రైతుల పేర్లతో రుణాలు తీసుకొని వాళ్లను బాధించిన వారిపై ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. భూకుంభకోణాలు అన్నింటిని వెలికితీస్తాం. రివర్స్ టెంటరింగ్ పేరుతో అక్రమాలు చేశారు. కాపర్‌డ్యాం కోసం 1500 కోట్లు తిరిగి ఖర్చుపెట్టాల్సి వచ్చింది. దీనిపై కూడా ప్రభుత్వం విచారణ చేపడుతుంది. తుగ్లక్ నిర్ణయాల వల్ల రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి పోయింది. రాష్ట్రంలో రోడ్ల మీద గుంతలు పూడ్చడానికి 850 కోట్లు ఖర్చయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పల్నాటి ప్రజలకు విముక్తిని ప్రసాదించారన్నారు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా మాచర్లకు 120 కోట్లు ముఖ్యమంత్రి, ఎంపీ, మంత్రుల సహకారంతో రోడ్లకు నిధులు తీసుకొచ్చాం. 100 పడకల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపాము. వరికపూడిసెల ప్రాజెక్టుకు రూ.14 కోట్లు విడుదల చేశారు. అటవీ అనుమతులు వచ్చి, మార్చి నాటికి స్పష్టమైన విధివిధానాలు రూపొందుతాయి. వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయపురిసౌత్‌ను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. స్వపరిపాలన, పంచాయతీ లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహకరించిన ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆయా దేశాల్లో జరుగుతున్న తిరుగుబాట్లు ప్రపంచానికి సైతం ప్రమాదమే

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఆఫ్ఘనిస్తాన్ మొదలై ఇప్పుడు సిరియాతో సహ జరుగుతున్న తిరుగుబాట్లు ఆయా దేశాల ప్రజలకే కాదు. ప్రపంచానికి సైతం ప్రమాదకరమని, అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన చర్చా గోష్ఠిలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆయా దేశాల్లో తిరుగుబాట్లు-కారణాలు-పర్యవసానాలు అంశంపై చర్చజరిగింది. చర్చలో విశ్లేషకులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ సరిగ్గా 4నెలలక్రితం బంగ్లాదేశ్ ప్రధానినివాసంలో కనిపించిన దృశ్యాలే ఇవాళ సిరియా అధ్యక్ష భవనంలో కనిపిస్తున్నాయని ప్రజాగ్రహానికి గురైన బంగ్లా ప్రధాని షేక్ హసీనా అధికారిక నివాసంలో తిరుగుబాటు దారులు దాడిచేసి ఇంటిని లూటి చేసిన దృశ్యాలే సిరియా అధ్యక్ష భవనంలో రిపీట్ అయ్యాయన్నారు. సిరియా అధ్యక్షుడిగా రెండున్నర దశాబ్దాలపాటు ఆదేశాన్ని ఏలిన బషర్ అల్ అసద్ దేశాన్ని విడిచిపారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 2022లో శ్రీలంక అధ్యక్షుడు గొట బయ రాజపక్సే, 2021లో ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ చవి చూశారన్నారు. చర్చలో విద్యావేత్త ఎస్.రవిబాబు, ఉపాధ్యాయులు నారపరెడ్డి, సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

గుంటూరు విద్య, డిసెంబర్ 12, ప్రభాతవార్త : ఎల్ఐసి 706గుంటూరు బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గుంటూరులో జరిగిన లైఫ్ ఇనూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సిఏబి 706బ్రాంచ్ ఏజెంట్స్ 15వ సర్వసభ్య సమావేశంలో ఆలిండియా లియాఫీ సెక్రటరీ జనరల్ భీమిశెట్టి మార్కండేయులు సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షులుగా ఈ సుబ్బారావు, సెక్రటరీగా ఎస్ జగదీష్, కోశాదికారిగా జి. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ముప్పాల శ్రీనివాసరావు, వివిఎన్ యామినీ దేవి, జాయింట్ సెక్రటరీగా జివి నాంచారయ్య, వి.సింపిరెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కే.చంద్రయ్య, జి.షాహిద్, లేడీ కోఆర్డినేటర్‌గా కె.సుమతి, జెంట్స్ కోఆర్డినేటర్ గా నరహరి శ్రీనివాసరావు, ఇయర్లీ పాటర్న్‌గా స్వామి సుజాతాలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవిందు శ్రీనివాస్ షేక్ ఖాశీం వలీ, జె.జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేస్తూ ఏజెంట్ల సంక్షేమానికి నూరు శాతం కృషిచేస్తామని మార్కండేయులు ఆదేశాల మేరకు ఆయన అడుగుజాడల్లో నడుస్తామని పేర్కొన్నారు.

**ఒరిజినల్ పాస్‌పోర్టులు పోయినవి**

గుంటూరు జిల్లా పొన్నూరు టౌన్ డి.నెం.21-6-4 నివాసి బాలత్రినాద్ గారి భార్య కొట్టె శిరీషా గారికి చెందిన పాస్ పోర్టు నెం. N1575560 వారి కుమార్తె గారికి చెందిన జంగం రిష్వి పాస్‌పోర్టు నెం.U0724578లు గుంటూరు నుండి పొన్నూరు బస్‌లో వస్తుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెంబరును సంప్ర: 9441042878.

# అంతరాష్ట్ర దొంగ అరెస్టు

## -రూ.7లక్షల41వేల విలువ గల బంగారం,వెండి ఆభరణాలు స్వాధీనం

## -పోలీసు అధికారులు,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల,డిసెంబర్12,ప్రభాతవార్త :** బాపట్ల జిల్లాలో పలు చోట్ల దింగతనాలు జరుగుతుండగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి వాటిని చెదించడం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ ఎమ్.డి మెయిన్ పర్యవేక్షణలో చీరాల 1టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎమ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చీరాల 1టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ కమలాకర్ వారి సిబ్బందితో రెండు ప్రత్యేక బృందాలలో ఏర్పాటు చేశారు..వీరు ప్రస్తుతం ఉన్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని దొంగతనం కేసులలోని ముద్దాయిల ఆచూకి నిమిత్తం ముమ్మరంగా గాలింపు చర్యలు నిర్వహించారు.




ఈ క్రమంలో 2024 డిసెంబర్ 12న గురువారం రాబడిన కచ్చితమైన సమాచారంతో చీరాల 1టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ కే కమలాకర్ సిబ్బందితో కలసి చీరాల టౌన్ పరిధిలోని రైల్వే స్టేషన్ దగ్గర మధ్యాహ్నం సమయంలో ముద్దాయి కస్తూరి అప్పన్న/శ్రీను/వీరప్పన్న ను అదుపులోకి తీసుకున్నారు.అతడు చీరాల 1టౌన్,గూడూరు2 టౌన్,బిక్కవోలు పోలీస్ స్టేషన్ పరిధిలలో దొంగిలించబడిన సుమారు రూ.7,41,000లు విలువ గల చోరీ సొత్తు రికవరీ చేయడం జరిగిందన్నారు.వీటిలో సుమారు 98గ్రాముల బంగారం,150గ్రాముల వెండి ఆభరణాలు ఉన్నవని అన్నారు.అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుండి 5కేసులలో దొంగిలించిన సొత్తు రికవరీ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చీరాల 1టౌన్ ఇన్స్పెక్టర్ ఏమ్ శ్రీనివాసరావు,ఎస్ఐ కే కమలాకర్,హెడ్ కాని స్టేబుల్‌లు తన్నీరు శ్రీనివాసరావు,బి అచ్చయ్య, జి ప్రసాద్,కానిస్టేబుల్‌లు బి బాల చంద్ర,పి కృష్ణ, ఎన్ వెంకటేశ్వర్లు,షేక్. నాగూరు బాషాలను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

## నాదెండ్ల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీకె నాగేశ్వరరావు



**నాదెండ్ల,డిసెంబర్12,ప్రభాతవార్త:** నాదెండ్ల పోలీస్‌స్టేషన్‌ను నరసరావుపేట డిఎస్‌పి కె నాగేశ్వరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఎస్ఐ పుల్లారావుతో పలు మండల పరిధిలోని పలు సమస్యలపై చర్చించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల ఎస్ఐ పుల్లారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలి




**కర్లపాలెం,డిసెంబర్12,ప్రభాతవార్త :** గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు, సర్పంచులు కృషి చేయాలని ఎంపిపి యారం వనజ అన్నారు.సుస్థిరాభివృద్ధి పై సర్పంచ్‌లు కార్య దర్శులు,ఐసిడిఎస్ సూపర్వైజర్స్, సచివాలయం సిబ్బందికి రెండు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమైయ్యాయన్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎంపిపి వనజ,జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి,ఎంపిడివో అద్దురి శ్రీనివాసరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి ఐనంపూడి శ్రీనివాసరావు,పశువైద్యాధికారి రేచల్ దివ్య,ఏపిఎం శ్రీనివాసులు రెడ్డి,సర్పంచ్‌లు,కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది.ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో సైకో హల్‌చల్

**మాచర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో బుధవారం రాత్రి ఓ సైకో హల్‌చల్ చేశాడు. మాచర్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటి తలుపులు కొట్టడంతో ఆ ప్రాంత వాసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో



పోలీసులు అతణ్ని పట్టుకొని బుధవారం రాత్రి పోలీసు స్టేషన్‌కు తరలించి, కొద్దిసేపటి తర్వాత వదిలేశారు. అయినప్పటికీ అతను స్టేషన్ ముందే ఉండి, రాత్రి సమయంలో స్పెషల్ డ్యూటీలో ఉన్న కర్నూలు ఏపీఎస్పీ కానిస్టబుల్‌ను కొట్టేందుకు కర్రతో వెంబడించాడు. దాడిచేయబోగా స్థానిక పోలీసులు అతన్ని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు.

## చోరి కేసులో నిందితుల అరెస్టు

**చిలకలూరిపేట,డిసెంబర్12,ప్రభాతవార్త:** నాదెండ్ల మండలం గణపవరం గ్రామపరిధిలోని రైస్ అండ్ డాల్‌మిల్‌లో ఈనెల9వ తేది జరిగిన చోరి కేసుకు



సంబందించి మిక్కిలి సందీప్ అనే ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు నరసరావుపేట డిఎస్‌పి కె నాగేశ్వరరావు తెలిపారు. గురువారం పట్టణంలోని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదిన గణపవరం గ్రామ పరిధిలోగల రైస్ అండ్ డాల్‌మిల్‌లో రూ 4,35,000లక్షలు చోరికి గురైనట్లు కనకం లక్ష్మయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీస్ అధికారుల చోరికి పాల్పడ్డ మిక్కిలి సందీప్ అనే యువకుడిని ఆదుపులోకి తీసుకొని ముద్దాయి చోరి చేసిన రూ4,35,000లక్షల నగదును స్వాధినం చేసుకున్నట్లు డిఎస్‌పి కె నాగేశ్వరరావు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ సుబ్బనాయుడు, ఆయన బృందాన్ని డిఎస్‌పి అభినందించారు. గంజాయి, బెల్ట్ షాపులు సైబర్ నేరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి చర్యలకు పాల్పడేవారిపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ సుబ్బనాయుడు, నాదెండ్ల ఎస్ఐ పుల్లారావు, రూరల్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## ములకలూరులో రెవిన్యూ సదస్సు

### - పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు, అధికారులు

**నరసరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని ములకలూరు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు రెవిన్యూ సదస్సులో పాల్గొన్నారు. గురువారం తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ టి.వి.కృష్ణకుమారి, వివిధశాఖల అధికారులు పాల్గొని మాట్లాడారు. రెవిన్యూ సదస్సులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎటువంటి భూ సమస్యలు లేకుండా




గ్రామాలను ఉంచేందుకు కూటమి ప్రభుత్వం సదస్సులను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలిపారు. గ్రామాలలో ఎక్కువ శాతం భూమికి సంబంధించిన వివాదాలు ఉండటం వలనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలియజేశారు. అనంతరం గ్రామంలో నూతన చెత్త సేకరణ రిక్షాలను, కార్మికులకు యూనిఫాంను ఎమ్మెల్యే అరవింద్‌బాబు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో నేడు రైతు ర్యాలీ

### - విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యేలు

**నరసరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం



రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీని నిర్వహిస్తున్నారు. ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికలను జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీమంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడులు ఆవిష్కరించారు. గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కేవలం అధికారం కోసం రైతులను కూటమి ప్రభుత్వం అబద్దపు హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే వారిని నిలువున మోసం చేసిందన్నారు. వైకాపా హయాంలో రైతులకు ఏడాదికి రూ.13 వేలు అందిస్తే తాము అధికారంలోకి వస్తే రూ.20 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కూటమి నాయకులు మొండి చేయి చూపారన్నారు. కనీసం బడ్జెట్‌లో సైతం రైతులకు ఇచ్చే సహాయంపై కేటాయింపులు లేవన్నారు. రైతులకు న్యాయం చేయాలని వారి పక్షాన పోరాటం చేస్తామన్నారు. సూపర్ సిక్స్ అంతా బోగస్ అని కూటమి ఆరు నెలల పాలన స్పష్టం చేసిందన్నారు. ధాన్యం కొనుగోళ్ళు ఎక్కడా లేవన్నారు. కేంద్రం ప్రకటించిన రూ.1700లు మద్దతు ధర రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఆర్‌బికేల ద్వారా రైతులకు ఇటువంటి ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పరికరాలు ఇవ్వడం లేదన్నారు. ధాన్యం రైతుతో పాటు పత్తి రైతు తాము పండించిన పంటలను అమ్ముకోలేక అప్పులపాలయ్యారని తెలిపారు. వైకాపా నాయకులపై కేసులు పెట్టి ఎలా వేధించాలి అనే దానిపై ఉన్న శ్రద్ధను ఇప్పటికైనా రైతులను ఆదుకునేందుకు చూపాలని జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీమంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడులు కోరారు.

## రైతులకు సకాలంలో రుణాలు అందించండి

**కొల్లూరు, డిసెంబర్ 12 (ప్రభాతవార్త) :** స్థానిక కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల లెవల్ బ్యాకర్స్ మీటింగ్ మండల అభివృద్ధి అధికారి కె.నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు సకాలంలో రుణాలు అందించడం సురక్ష స్కీం, సురక్ష భీమా, యోజన జీవనజ్యోతి భీమా, మరియు ఆధార్ సీడింగ్ హౌసింగ్ సకాలంలో చేయాలని, లీడ్ అని బ్యాంకు మేనేజర్ శివకృష్ణ వివిధ శాఖలకు సూచించడం జరిగింది. అదే విధంగా



వెలుగు డ్వాక్రా మహిళలకు అంతర్గత రుణాలు ఇవ్వాలని అర్హత కలిగిన స్వయం సహకార సంఘాలకు రుణాలు ఇవ్వాలని వెలుగు డిపిఎం లక్ష్మణాచారి తెలియజేశారు. ఈ సమావేశంలో ఏపిఎం రాము రాంబాబు, చంద్రశేఖర్, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల ఆందోళన

**నరసరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్ ఎదుట గురువారం జర్నలిస్టుల జేఏసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నాయకులు టివీ-9 ప్రసాద్, సాక్షి రమణారెడ్డి, వార్త జగన్‌మోహన్‌రెడ్డి, ఐ న్యూస్ నాగరాజు తదితరులతో పాటు ఎంఐఎం నాయకులు కరిముల్లా, మౌలాలి, ఎస్సీ నాయకులు గోదా రమేష్ పాల్గొని మాట్లాడారు. బాధిత జర్నలిస్టు కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాడికి




పాల్పడిన మోహన్‌బాబును, అతని అణుచరులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సంఘటనపై స్పందించాలన్నారు. జర్నలిస్టుల భద్రతకు చట్టం తేవాలన్నారు. మోహన్‌బాబును శిక్షించే వరకు ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## కారంపూడి మండలంలో ఆకస్మిక విద్యుత్తు తనిఖీలు

**కారంపూడి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్తు శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ చౌర్యం చేస్తున్న వారిపై, వాడకం ఎక్కువగా ఉండి బిల్లులు తక్కువ వచ్చే వారి సర్వీసులను, వినియోగదారులకు మంజూరైన లోడ్ కంటే అధికంగా వాడుకునే సర్వీసులను తనిఖీలు నిర్వహించి వారిపై కేసులు రాసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ సీహెచ్ వెంకటేశ్వరరావు, డీపీ ఈ ఎన్.సింగయ్యలు తెలిపారు. మాచర్ల డివిజన్లోని 165 మంది సిబ్బంది, 55 మంది అధికారులు 55 బ్యాచ్‌లుగా విడిపోయి కారంపూడి,



చింతపల్లి, చిన్నగార్లపాడు, చిన్నకొదమగుండ్ల, పెదకొదమగుండ్ల, రెడ్డిపాలెం, మిరియాల, ఒప్పిచర్ల, సన్నెగండ్ల గ్రామాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మీటర్ లేకుండా లైన్‌పై నుంచి కరెంటు వాడుకుంటున్న 11 మందిపై రూ.11 వేలు, మీటర్లు ఉన్నా వైర్ డైరెక్టు చేసి వాడుకుంటున్న ఏడుగురిపై రూ.2 లక్షలు, ఇంటి నిమిత్తం తీసుకుని వ్యాపారానికి వాడుతున్న ఎనిమిది మందిపై రూ.45 వేలు, అనుమతి పొందిన లోడుకంటే ఎక్కువ లోడ్ అదికంగా వాడుకుంటున్న 100 మందిపై రూ.3.39 లక్షలు, ఎక్కువ రీడింగ్ ఉండి, తక్కువ బిల్లులు ఇచ్చిన వారికి ఒకరికి రూ.5 లక్షలు మొత్తం కలిపి రూ.10 లక్షల 95 వేలు జరిమానా వేసినట్లు తెలిఏపారు. తనిఖీలు భారత విద్యుత్ చట్టాలకు లోబడి చేస్తున్నామన్నారు. పట్టణాల్లో ప్రతి మీటరకు సీల్స్ ఉండేలా చూసుకోవాలన్నారు. సీల్స్ తొలగించి విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కేసులు రాస్తామని హెచ్చరించారు. తనిఖీల్లోన్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ శ్రీనివాసరావు (గురజాల), రామయ్య (మాచర్ల), వీరేశ్వరరావు (దాచేపల్లి), అసిస్టెంట్ ఇంజినీర్స్ కోటేశ్వరరావు, లక్ష్మణనాయక్, భగవాన్‌నాయక్, వెంకటేశ్వర నాయక్, కారంపూడి ఏఈ ఆంజనేయులు, సిబ్బంది, మాచర్ల డివిజన్లోని లైన్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు పాల్గొన్నారు.

## సిద్దాంతి షేక్ కరిముల్లాకు సత్కారం

**చిలకలూరిపేటటౌన్,డిసెంబర్12,ప్రభాతవార్త:** లాలూ దాదాసాహెబ్ సేవా సమితి ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న షేక్ సిద్దాంతి కరిముల్లాను గురువారం జరిగిన కార్యక్రమలో న్యూమాంక్స్ కుంగ్‌ఫూ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్రస్దాయి పోటీలలో సిద్దాంతి కరిముల్లా ఎంతో సహకరించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్రమ్, దరియావలి, యడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలను పక్షం రోజుల్లో తెలియజేయాలి

### -కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు



**పొన్నూరు, డిసెంబర్ 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట)లో పలు పూజలకు సంబంధించిన టిక్కెట్లు ప్రారంభించేందుకు దేవాదాయధర్మాదాయశాఖ ఉపకమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారని, వీటిపై అభ్యంతరాలుంటే 15రోజుల్లో తెలియజేయాలని కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు కోరారు. అన్నప్రాసన, నామకరణం, పుట్టుపోగులు పూజా రుసుము రూ.100, అర్చన రూ.20,పొంగళ్ళ నివేదనకు రూ.10, దేవస్థాన ప్రాంగణంలో ఫంక్షన్లు, శుభకార్యాలు నిర్వహణకు రూ.250చెల్లించాలన్నారు. వీటిపై అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. దేవాలయం అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. దేవాలయం పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు దేవాలయం అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు.

## 15న కుంచనపల్లిలో ఉచిత వైద్యశిబిరం

**తాడేపల్లి,డిసెంబర్ 12,ప్రభాతవార్త :** మానవసేవా సంస్థ ఆధ్వర్యంలో కుంచనపల్లిలోని డీమార్ట్ పక్కన రామ్ స్నేహ ఎవన్యూ అపార్ట్‌మెంట్‌లో ప్రతినెలా రెండవ ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయబడుతుందని మానవ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వంగర సురేష్‌కుమార్ తెలిపారు.డిసెంబర్ 15వ తేది ఆదివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 1గంటవరకు జరిగే ఈ వైద్యశిబిరంలో కంటి వైద్యులు,జనరల్ వైద్యులు,డయాబెటిక్,దంత వైద్యులు పాల్గొని ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా అందిస్తారన్నారు.వైద్యశిబిరంలో ఉచితంగా షుగరు,బిపి పరీక్షలు చేయబడతాయన్నారు.ఈ అవకాశాన్ని రామ్ స్నేహ ఎవెన్యూలో నివసిస్తున్నావారు.కుంచపల్లి మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## విద్యుత్ తనిఖీలలో 50 కేసులు నమోదు : డీఈఈ రాజశేఖర్

**కొల్లిపర,డిసెంబరు 12 ప్రభాతవార్త:** విద్యుత్ తనిఖీలలో 50 కేసులు నమోదు చేయటం జరిగిందని విద్యుత్ డీఈఈ రాజశేఖర్ తెలిపారు.గురువారం స్థానిక సబ్‌స్టేషనులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో విద్యుత్ బిల్లులు కట్టించుకునే సంభంధిత కాంట్రాక్టర్‌ను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.వినియోగదారుల ఇబ్బందు లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు బిల్లులను ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద యధావిధిగా చెల్లించవచ్చన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొల్లిపర మండలానికి బిల్లుకలెక్టరును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.శుక్రవారం నుంచి విద్యుత్ బిల్లులు యధావిధిగా చెల్లించవచ్చున్నారు.తనిఖీలలో నమోదు అయిన కేసులలో వారికి సుమారు రూ.2 లక్షలు అపరాధ రుసుము ను విధించినట్లు తెలిపారు.సమావేశంలో ఏఈ ప్రదీప్‌కుమార్,సబ్‌ఇంజనీర్ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వంసిద్ధం

**కారంపూడి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** సాగునీరు చివరి భూములకు చేరాలనే ఉద్దేశంతో సాగునీటి ఎన్నికలకు రంగం సిద్ధం చేసింది. గత



వైకాపా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సాగునీరు అందక మేజరు కాలువలకు మరమ్మతులు కూడా మరచిపోయారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నికలకు శ్రీకారం చుట్టారు. వీటి నిర్వహణకు ఇప్పటికే జలవనరుల శాఖాధికారులు కసరత్తు పూర్తి చేశారు. జిల్లా అధికారుల ఆదేశాలతో బుధవారం నోటిఫికేషన్ విడుదల చేవారు. కారంపూడి సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికే గ్రామాల్లో నీటి సంఘాలకు సంబంధించి ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ఆయా ప్రాంతాల్లో ప్రదర్శించారు. ఈ నెల 14న 16 నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు రెవెన్యూ, జలవనరుల శాఖాధికారులు సిద్ధమై, ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ సైతం ఇచ్చారు. 2003లో సాగునీటి సంఘాలకు ఎన్నికలు మొదలవగా, చివరిసారిగా 2015లో జరిగాయి. ఈ పదవీ కాలం 2020లో ముగిసింది. కారంపూడి సబ్ డివిజన్ పరిధిలోని కారంపూడి, మిరియాల, చింతపల్లి, ఒప్పిచర్ల, చర్లగుడిపాడు, గోగులపాడు, పల్లెగుంత, గంగవరం, పులిపాడు, గామాలపాడు, జానపాడు, గుత్తికొండ, గుండ్లపల్లి పరిధిలోని ఆయా గ్రామాల్లోనే ఎన్నికలు జరగనున్నాయి. రైతులు తమ గుర్తింపు కార్డుతో వచ్చి ఓటు వేయాల్సి ఉంటుంది. 17వ తేదీన 2 డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఎన్నికలు, డీసీ-3, డీసీ-4 ఎన్నికలు జరగనున్నట్లు జలనరుల అధికారులు తెలిపారు.

## రైతు ప్రయోజనాలు కాపాడుతున్న కూటమి ప్రభుత్వం

**తెనాలి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితులకు ప్రాధాన్యం కల్పిసూత రైతులు పండించిన ధాన్యం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయటం హర్షణీయమని జనసేన




నాయకులు పేర్కొన్నారు. స్థానిక కూటమి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో జనసేన సీనియర్ నాయకులు తోటకూర వెంకట రమణరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 21రైతు సేవా కేంద్రాల ద్వారా 327 మంది రైతులు వద్ద నుండి 21లక్షల 20వేల250మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకు గాను 36మంది రైతులకు నాలుగు కోట్ల 39లక్షల రూపాయలు నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల కార్యాచరణకు, పటిష్టమైన విధానాన్ని అమలు చేస్తున్నారని, పార్టీ నాయకులు వివరించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాలో గల 18మండలాలలోని 150రైతు సేవ కేంద్రాలను ధాన్యం కొనుగోలు నిమిత్తం, 45క్లస్టర్ పాయింట్లుగా ఏరా ్పటు చేశారని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రం వద్ద నాణ్యత ప్రమాణాలను పరిశీలించడానికి తగు పరికరాలను ఏర్పాటు చేయడం ద్వారా గోనె సంచులు రవాణా, సదుపాయాలు ముందస్తుగా కల్పించడం వలన రైతులకు కొంత ఊరట లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ

**అమరావతి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** అమరావతి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలపై రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ అధికారి జ్యోతిబాసు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిపార్ట్‌మెంట్ నుండి కె.మోహన్‌రావు హాజరయ్యారు. మండల సిబ్బంది పనితీరు గురించి తనిఖీ చేశారు. ఎంపిడిఓ టి.పార్వతీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఇమామ్‌బి, విద్యాశాఖాధికారి శివబాబు, హెల్త్ డిపార్ట్‌మెంట్ తరపున లక్ష్మి మనోహర్, మహిళా పోలీసులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.




## పెద్దరామయ్య మృతి పార్టీకి తీరనిలోటు

**దుర్గి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** దుర్గి మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి పెద్దరామయ్య(95) మృతి పార్టీకి తీరనిలోటని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందారెడ్డి అన్నారు. అనారోగ ్యంతో మృతి చెందిన రామయ్య భౌతికకాయాన్ని ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుబూతిని తెలిపారు. రామయ ్య మృతి ఎంతో భాదాకరమని , తమ కుటుంబంతో 60 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. జంగమహేశ్వరపాడుకు చెందిన పెద్దరామయ్య 1962 నుంచి 1967 వరకు దుర్గి సర్పంచ్‌గా పనిచేశారు. గ్రామాభివృద్ధితో పాటు దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు. పాఠశాల భవనాల నిర్మాణం



చేపట్టి పాఠశాల అభివృద్ధికి సహాయ, సహకారాలందించారు. పాఠశాలపై ఉన్న మక్కువతో ఇప్పటికీ ఉత ్తమ విద్యార్థులకు ప్రతి సంవత్సరం నగదు బహుమతులను ఆయన కుమారుడు వెంకటేశ్వర్లు అందచేస్తూ పాఠశాల పురోగతికి సహకరిస్తున్నారు. పెద్దరామయ్య భౌతికాయాన్ని పలువురు టిడిపి నాయకులు, అభిమానులు సందర్శించి ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుబూతిని తెలిపారు.

## నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు జాబ్ మేళాలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలియజేశారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాలుగు కంపెనీలు జాబ్‌మేళాను నిర్వహించాయి. ఈ మేళాకు మొత్తం 71 మంది అభ్యర్థులు హాజరు కావడం జరిగిందన్నారు. వారిలో 54 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యా




..రు. కార్యక్రమంలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ డిఈవో టి.రమాదేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరమ్మలు పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందించారు.

## టిడిపి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ సత్తెనపల్లి



నియోజకవర్గ అభివృద్ధిలో నాగోతు శౌరయ్య చేసిన కృషిని వివరించారు. ఆయన భగవంతుని కృపతో సుఖ సంతోషాలతో నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య మాట్లాడుతూ తాను నిర్వహించే పార్టీ, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాగ్దేవి జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి పోటీలు

రొంపిచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త : వాగ్దేవి జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు. 50వ జూనియర్ బాలుర జట్ల ఎంపిక ఈ నెల 14న శనివారం జరుగుతుందన్నారు. వాగ్దేవి కళాశాల ఆవరణలో జరిగే పోటీలు జిల్లా కబడ్డీ సంఘం సెక్రటరీ ఎం.సుబ్బరాజు పర్యవేక్షిస్తున్నారు. 20 సంవత్సరాల వయస్సు, 70 కేజీల లోపు బరువు ఉన్న క్రీడాకారులు తమ ఒర్జినల్ ఆధార్ కార్డు తీసుకొని పోటీలకు రావాలన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని పి.డి. రాయల ఆంజనేయులు తెలియజేశారు.

## యంబిటి సుభాని మేస్త్రిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్12,ప్రభాతవార్త:** పట్టణంలోని 18వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు యంబిటి సుభాని మేస్త్రి అనారోగ్యంతో ఉన్నందున ఆయనను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్,ఆరికట్ల కోటేశ్వరరావు, వాహబ్, అజారుద్దిన్, అమరా మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తోట శివరాం ప్రసాద్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్12,ప్రభాతవార్త:** పట్టణంలోని పురుషోత్తమపట్నం 33వ వార్డుకు చెందిన తోట శివరాం ప్రసాద్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం పురుషోత్తమపట్నంలోని వారి నివాసానికి వెళ్లి శివరాం ప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్,మరియు 33వ వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## జంగా ప్రసన్నను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,డిసెంబర్12,ప్రభాతవార్త:** పట్టణంలోని కుమ్మరికాలనీ 7వ వార్డుకు చెందిన జంగా ప్రసన్న అనారోగ్యానికి గురవ్వడంతో గురువారం ఆయనను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, జంగా వినాయకరావు, పిల్లి కోటి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మునిసిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు

**చిలకలూరిపేట, డిసెంబర్12,ప్రభాతవార్త:** మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో డాక్టర్ ఆగర్వాల్ ఐకేర్ ఆసుపత్రి గుంటూరు వారి సౌజన్యంతో పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ వైద్యశిబిరాన్ని కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సిహెచ్‌వి రమణారావు, సిహెచ్ సునీత మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అమరావతిలో వాహన తనిఖీలు

**అమరావతి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** అమరావతిలో వాహన తనిఖీలను ఎస్.ఐ. రాజశేఖర్ గురువారం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ సరైన దృవపత్రాలు లేకుండా వాహనాలను నడపవద్దన్నారు. మైనర్లు వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని ఎస్.ఐ. రాజశేఖర్ ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు.



## పేదరికం లేని గ్రామాలుగా అభివృద్ధి చేయాలి : ఎంపిడిఓ రామకృష్ణ

**పెదకూరపాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడంతో పాటు అభివృద్ధి చేసుకోవాలని ఎంపిడిఓ రామకృష్ణ అన్నారు. ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. పేదరికం లేని గ్రామాలుగా తయారు చేయాలన్నారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## న్యాయవాదులకు ఉచిత కంటి వైద్య శిబిరం

**సత్తెనపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** న్యాయవాదులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. నరసరావుపేట పట్టణానికి చెందిన మ్యాక్సివిజన్ రామలింగారెడ్డి కంటి వైద్య నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలను నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంభాల అనీల్‌కుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. న్యాయవాదులకు, గమస్తాలకు, కోర్టు సిబ్బందికి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి తౌషిద్ హుస్సేన్, రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి మహ్మద్ గౌస్ శిబిరంలో పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం

**పెదకూరపాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులను అందజేశారు. గత రెండు రోజులుగా జిఆర్‌సిఆర్‌కె చైతన్య హైస్కూల్‌లో షెటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరిగాయి. రాష్ట్రస్థాయి పోటీలలో 85 టీములు పాల్గొన్నాయి. వాలీబాల్ పోటీలకు 35 టీములు వచ్చాయి. బ్యాడ్మింటన్‌కు 25 టీములు వచ్చాయి. గెలుపొందిన క్రీడాకారులకు స్థానిక నాయకులు బహుమతులు అందజేశారు.



## నిధుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలి : ఎంపీడీఓ విజయలక్ష్మీ

**కొల్లిపర,డిసెంబరు 12 ప్రభాతవార్త:** పంచాయతీ అభివృద్ధికి నిధుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సర్పంచ్‌లకు..కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఎంపిపి భీమవరపు పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయలక్ష్మీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.అనంతరం పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పలు అంశాలపై సర్పంచ్‌లకు,కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు.కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి భార్గవ్,పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం

### -తహశీల్దార్ సిద్దార్థ

**కొల్లిపర,డిసెంబరు 12 ప్రభాతవార్త:** రైతులు తమ సమస్యలను ధరఖాస్తుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని తహశీల్దార్ సిద్ధార్థ చెప్పారు.గురువారం మండల పరిధిలోని దంతలూరులో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.రైతుల నుండి దంతలూరు రైతు సదస్సులో 9 ధరఖాస్తులు వచ్చాయని వాటిని విచారణ చేసి పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు శానిటేషన్ పనులు : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు శానిటేషన్ పనులు ప్రతి రోజూ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలోని శివమందిర్ ప్రాంతంలో శానిటేషన్ నిర్వహించారు. స్వయంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు కాలువలలో పూడికతీత పనులు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ శానిటేషన్‌పై ప్రత్యేక పరిశీలన ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



**పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు : ఎమ్మెల్యే అరవింద్‌బాబు**

పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం సత్తెనపల్లి రోడ్డు, పల్నాడురోడ్డులలో ఉన్న అన్న క్యాంటీన్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.5లకే అందించే అల్పాహారం, భోజనం శుచి, శుభ్రతతో ఉండాలని క్యాంటీన్‌లోని సిబ్బందికి ఎమ్మెల్యే అరవింద్‌బాబు సూచించారు.

## రాజుపాలెం మండలంలో రెవిన్యూ సదస్సు

### - హాజరైన ఎమ్మెల్యే కన్నా

**రాజుపాలెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలో రెవిన్యూ సదస్సును గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రెవిన్యూ సదస్సుల వలన నూరుశాతం భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఖచ్చితంగా గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయినటువంటి సమస్యలను ఇప్పుడు పరిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి ఎన్నో వివాదాలు ఈ సదస్సులతో పరిష్కారం అవుతాయన్నారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించి ప్రతి రెవిన్యూ గ్రామాన్ని అధికారులు సందర్శించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.ఈ క్యాక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం పాల్గొన్నారు. సియోనో లూథరన్ చర్చి నిర్వాహకులు పట్టణంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం పేద మహిళలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో కన్నా వెంట ఉన్నారు.

## పివిపి గార్డెన్స్‌కు ఎమ్మెల్యే కన్నా శంఖుస్థాపన

**సత్తెనపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** సత్తెనపల్లి రూరల్ మండలంలోని ఫణిదం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పివిపి గార్డెన్స్‌కు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ గురువారం శంఖుస్థాపన చేశారు. అనంతరం కన్నా మాట్లాడుతూ ఈ గార్డెన్స్ పట్టణ, రూరల్ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి దాతలు గురువారం విరాళం అందజేశారు. నరసరావుపేట పట్టణానికి చెందిన పొట్టి మూర్తి జగదీష్ - సుధాలక్ష్మి రూ.లక్షా 116లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాధవిదేవి మాట్లాడుతూ భక్తులు ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. విరాళాలకు సంబంధించి పన్ను మినహాయింపు ఉంటుందని ఈవో మాధవిదేవి తెలియజేశారు.




## పట్టణంలో శంకర భాష్య పారాయణఅంజలి

**రొంపిచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలో శ్రీ శంకర భాష్య పారాయణఅంజలి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సత్తెనపల్లిరోడ్డులోని కళ్యాణ మండపం నుండి 63 మంది స్వామిజీలు, పీఠాధిపతులు, 400 మంది మహిళలచే కోలాటం, భజన, భక్తి గీతాలతో శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. 16వతేదీ సోమవారం ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. విలేకర్ల సమావేశంలో కపలవాయి విజయ్‌కుమార్‌తో పాటు శంకరానందగిరి స్వామిజీ, బత్తుల మురళి, చేగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

**నకరికల్లు, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశాన్ని గురువారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఏర్పాటు చేశారు. సభకు సుబ్బారావు అధ్యక్షత వహించారు. క్రిస్మస్ సందేశాన్ని కె.ఎం.విక్టర్ అందించారు. సంఘం గౌరవాధ్యక్షులు రంగనాయకులు, కోశాధికారి ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ పచ్చల నాగభూషణం, రాజేశ్వరరావు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు.

## వాగ్దేవి జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి పోటీలు

**రొంపిచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** వాగ్దేవి జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు. 50వ జూనియర్ బాలుర జట్ల ఎంపిక ఈ నెల 14న శనివారం జరుగుతుందన్నారు. వాగ్దేవి కళాశాల ఆవరణలో జరిగే పోటీలు జిల్లా కబడ్డీ సంఘం సెక్రటరీ ఎం.సుబ్బరాజు పర్యవేక్షిస్తున్నారు. 20 సంవత్సరాల వయస్సు, 70 కేజీల లోపు బరువు ఉన్న క్రీడాకారులు తమ ఒర్జినల్ ఆధార్ కార్డు తీసుకొని పోటీలకు రావాలన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని పి.డి. రాయల ఆంజనేయులు తెలియజేశారు.

## శ్రీకృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో దూర విద్య కోర్సులు

**రొంపిచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** శ్రీకృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో దూర విద్య కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఛైర్మన్ కొల్లి బ్రహ్మయ్య గురువారం తెలియజేశారు. బిఏలోని అన్ని విభాగాలు, బికాంలోని జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్, బ్యాచ్‌లర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, ఎంఏ (ఇంగ్లీష్, తెలుగు, హిందీ, సంస్కృతం), ఎంఏ (ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషయాలజీ, జర్నలిజం), ఎంఎస్సీలో (బోటనీ, జువాలజీ కోర్సులు ఉన్నాయన్నారు. అదే విధంగా హోటల్, హాస్పటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు, సర్టిఫికెట్ ఇన్ హెచ్‌ఐవి, ఎయిడ్స్ కౌన్సిలర్ కోర్సులు, డిప్లమో ఇన్ ఫుడ్ ప్రొటెక్షన్ వంటి కోర్సులతో పాటు డిప్లమో ఇన్ సైకాలజికల్ గైడెన్స్, కౌన్సిలింగ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపు పొందిన ఓపెన్ టెన్త్, ఇంటర్ అన్ని గ్రూపులకు ఒకే ఏడాదిలో సర్టిఫికెట్లు అందించే కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఛైర్మన్ కొల్లి బ్రహ్మయ్య తెలియజేశారు.



## పర్యావరణాన్ని కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యత

**మాచర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త:** కేసీపీ యాజమాన్యం, రోటరీక్లబ్ ఆఫ్ మాచర్ల, కృష్ణవేణి, ఎస్‌కేబీఆర్, పలనాడు జూనియర్ కాలేజీ విద్యార్థులతో స్థానిక ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కేబీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణలో సుమారు 300 పైగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కేసీపీ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యత. మొక్కలను నాటి హరితవనాన్ని పెంపొందించాలన్నారు. డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా వాతావరణ కాలుష్యం నివారించి ఆనందకరమైన జీవితాన్ని ఆస్వాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.రామకృష్ణారావు, బాలయ్య, వై.వెంకట్రామయ్య, శివభాస్కర్, పఠాన్ నాగూర్‌వలి, రోటరీ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి, రాధ, సత్యప్రసాద్, శివ మెడికల్ రామ్మూర్తి, కర్నాటి వాసు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన : కొమ్మాలపాటి

**నరసరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కూటమి పాలన ప్రారంభం కాగానే రైతులు, పేద ప్రజలు ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో వైకాపా రాజకీయ కక్ష్యలతోనూ, అవినీతితోనూ పాలన చేసిందన్నారు. ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి రైతులకు మంచి చేశామన్నారు. అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదలకు భోజనం పెడుతున్నామన్నారు. వచ్చే సంక్రాంతికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను ప్రతి పట్టణం, గ్రామంలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తున్నామన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపిపి ప్రథమస్థానంలో నిలుపుతామని జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు కొట్టా కిరణ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కోట నాయక్ పాల్గొన్నారు.



## ప్రతిభకు ఆర్ధిక ప్రోత్సాహం అభినందనీయం

### -పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర

**తెనాలి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త) :** ప్రతిభగల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదని డాక్టర్ గోగినేని హరిప్రసాదరావు ఆశయాలను ముందుకు తీసుకువెళుతూ మెరిట్ విద్యార్థులకు ఆర్ధిక ప్రోత్సాహాన్ని అందించడం అభినందనీయమని పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్ర పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని డాక్టర్ గోగినేని ఉమా వైద్యశాల ప్రాంగణంలో గురువారం డాక్టర్ గోగినేని హరిప్రసాదరావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మెరిట్ విద్యార్ధికి ఆర్ధిక ప్రోత్సాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి డాక్టర్ గోగినేని ఉమ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్ర మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆర్థికలేమితో ఉన్నత చదువుకు దూరమయ్యే విద్యార్థులను గుర్తించి, వారి విద్యకు అయ్యే ఖర్చులను ట్రస్టు ద్వారా అందించడం వుభపరిణామం అన్నారు. డాక్టర్ గోగినేని ఉమ మాట్లాడుతూ ట్రస్ట్ ఆశయాలను వివరించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ గణపవరం గ్రామానికి చెందిన సామాన్య మధ్య తరగతి రైతు కుటుంబంలోని విద్యార్థిని హర్షితకు లక్ష రూపాయల నగదు ఎమ్మెల్యే నరేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గోగినేని లక్ష్మీప్రసాద్, గోగినేని సందీప్, ఈదర వెంకట పూర్ణచంద్, కన్నెగంటి మురళి, మంగమూరి యుగంధర్, గుమ్మడి సాంబశివరావు, పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సుకు 37 అర్జీలు

### -తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ

**తెనాలి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త) :** మండలంలోని కొలకలూరు గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 37అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ గోపాలకృష్ణ వెల్లడించారు. రైతుల భూముల సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు తగు ప్రాధాన్యం కల్పించిన నేపథ్యంలో కొలకలూరు గ్రామంలో తహశీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై అర్జీలను అధికారులు స్వీకరించారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన రైతు సదస్సులో 37అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ వెల్లడించారు. వీటిలో ఐదు సర్వే కొరకు, మూడు అర్జీలు ఆధార్ లింక్ కోసం, 29అర్జీలు పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణల కోసం వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో రైతులు పండించిన పంటను పొలాల నుండి బయటకి తెచ్చుకునేందుకు ఉపయోగపడే డొంకను, విస్తరించాల్సిన అవసరంపై తహశీల్దార్ వెంటనే స్పందించి, రైతులతో పాటు క్షేత్రస్థాయికి వెళ్ళి డొంకను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వాస్తవ పరిస్థితిని తహశీల్దార్‌కు వివరించారు. ఈ విషయమై తహశీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ రైల్వే ట్రాక్ అదనంగా వేయడం వల్ల డొంక ఇరుకైందని, ఈ విషయమై దుగ్గిరాల తహశీల్దార్‌తో కూడా మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులతో సమీక్షించిన అనంతరం కొంత మంది రైతుల నుండి భూమి సేకరించి విస్తరణకు కృషి చేస్తామని రైతులకు భరోసా కల్పించారు. అధికారుల స్పందన పట్ల రైతులు హర్షం వెలిబుచ్చారు.



## చదువుతో పాటు క్రీడల్లో ప్రాధాన్యం : ఎంరాజేశ్వరరావు

తెనాలి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త) : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్ ఎం.రాజేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక చినరావూరు తోటలోని కేంద్రీయ విద్యాలయంలో వార్షిక క్రీడా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక, దృఢత్వానికి దోహదం చేస్తాయని వివరించారు. కోవిడ్ అనంతరం ప్రతి మనిషి రోజుకు 10వేల అడుగులు నడవటం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని పరిశోధనలు చెబుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆరోగ్యపై శ్రద్ద ఉంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చిన్నారులు క్రీడల్లో రాణిస్తూ ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, వారిని క్రీడల్లో ప్రోత్సాహించాల్సిన ప్రాధాన్యతను గుర్తించాలని కోరారు. వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు పి.నాగరాజు మాట్లాడుతూ క్రీడలకు వైకల్యం ఏ మాత్రం అడ్డుకాదని చెప్పారు. తగిన ప్రోత్సాహం, పట్టుదల ఉంటే పతకాలు సాధించవచ్చునని చెప్పారు. క్రీడలకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 100, 400, మీటర్ల పరుగు పందెం, విద్యార్థుల తల్లిదండ్రులకు పరుగు పందెం, మ్యూజికల్ ఛైర్స్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.రాజేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్, ఉపాధ్యాయులు రామిరెడ్డి, అజయ్, దీప్తికమల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## గద్దర్ జాతీయ సాహితీ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ ప్రజ్ఞాచారి

**తెనాలి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం సాయితేజ జూనియర్ కళాశాల వేదికపై తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి మమత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గద్దర్ జాతీయ సాహితీ శివ పురస్కారాన్ని అందుకున్నారు. గద్దర్ కుమార్తె తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సాహితీ అకాడమీ ఛైర్మన్ జి.వి.వెన్నెల గద్దర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్, మనసు ఫౌండేషన్ అధ్యక్షులు చక్రవర్తి తదితర ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ పూర్ణ ప్రజ్ఞాచారి గద్దర్ జాతీయ సాహిత్య సేవా పురస్కారాన్ని అందుకున్నారు.



